TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 61 ఆదివారం, మార్చి 29, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే

# శివతాండవమే

- ఓంకారేశ్వర ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ నది గొప్ప పర్యాటక కేంద్రంగా మారబోతోందన్న ముఖ్యమంత్రి
- మూసీ ఒడ్డున మసీదు, చర్చి, గురుద్వారా నిర్మిస్తామని వెల్లడి




**హైదరాబాద్ :**ఓట్లు, నోట్ల కోసం మూసీ నదిని అభివృద్ధి చేయడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధ్యతగా పవిత్రంగా మూసీ నది అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈశ్వరుడి ఆశీర్వాదంతోనే మూసీనది ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు ఎవరైనా అడ్డుకుంటే శివతాండవం తప్పదని సీఎం హెచ్చరించారు. మూసీ నది అభివృద్ధిలో భాగంగా మంచిరేవుల వద్ద రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు తామంతా శివదీక్ష చేపట్టామని సీఎం పేర్కొన్నారు.ఓంకారేశ్వర ఆలయానికి శంకుస్థాపన : మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకేస్తోంది. గండిపేట మండలం మంచిరేవుల వద్ద చారిత్రక వీరభద్ర మచిలేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మించనున్న ఓంకారేశ్వర ఆలయానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా వీరభద్ర మచిలేశ్వర ఆలయానికి చేరుకున్న రేవంత్ రెడ్డికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి గోశాలలో గోపూజ నిర్వహించి చేవెళ్ల మండలం ఎన్కేపల్లి వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించనున్న అధునాతన గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మచిలేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో కలిసి వేదమంత్రోచ్చరణలు మారుమోగుతుండగా ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజచేశారు. సుమారు రూ.700 తో 8 ఎకరాల్లో రామప్ప ఆలయం తరహాలో నిర్మించనున్న ఓంకారేశ్వ ఆలయ నిర్మాణ శిలఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు.మూసీనదిని అభివృద్ధి చేసి తీరుతాం : మూసీ అభివృద్ధి ఈశ్వరుడి ఆశ్వీరాదంతో జరుగుతుందని, పునరుద్దరించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం దైవ నిర్ణయమని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వాల్లో ఎంతో మంది మూసీ నదిని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిం చినా సాకారం చేయలేకపోయారన్నారు. ఎన్ని విమర్శలు, ఆరోపణలు ఎదురైనా మూసీ నదిని అభివృద్ధి చేసితీరుతామని పునరుద్ఘాటించారు. నదీ ధులంతా అభివృద్ధి కోరుకుంటున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరైనా మూసీ నది ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే శివతాండవం చేస్తామని హెచ్చరించారు. మూసీ నది పనులు చేపట్టడం నిత్యవసరాల కంటే అత్యవసరమని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రకృతి తప్పిదాలతో దిల్లీ లాంటి నగరాలు కాలుష్యం భారినపడ్డాయని, మానవ తప్పిదాలతో మూసీనది వల్ల నల్గొండ జిల్లా ప్రజలు నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."మానవ తప్పిదాలకు పాల్పడటం వల్ల గొప్ప చరిత్ర గల హైదరాబాద్ నగరం కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. మూసీని ప్రక్షాళన చేయడం ద్వారా ఆ పరివాహక ప్రాంతంలో ప్రజలకు రైతులకు ఒక అద్భుతమైన పర్యాటక, వ్యాపార, ధ్యానమందిరంగా అభివృద్ధి చేయాలని, 1400 వందల ఏళ్ల చరిత్ర గల ప్రాంతాన్ని పునరుద్ధరించాలని మొట్టమొదట గండిపేట ప్రాంతంలో మూసీ ప్రక్షాళనకు సంబంధించి ఈశ్వరుడి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమాన్ని మా ప్రభుత్వం చేపట్టింది. అన్ని అడ్డంకులను ఈశ్వరుడే తొలగిస్తాడు. ఎవరైనా దీనికి దం చేసిన పెడర్థాలు అంటగట్టినా రాష్ట్ర ప్రభుత్వం శివతాండవం చేస్తుందని చెప్పదలుచుకున్నా"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే



హైదరాబాద్, మార్చి 28: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాల పై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిది' అని అన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలను భారత్ పూర్తి శక్తితో


# ఎదుర్కొంటోంది



**ఉత్తర్‌ప్రదేశ్ :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచం ఆందోళన చెందుతున్న తరుణంలో, భారత్ మాత్రం ఆ సంక్షోభాన్ని పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ తెలిపారు. నిత్యావసరాల కొరత వల్ల ప్రపంచమంతా ఆందోళన చెందుతున్నా, ఆ భారం సామాన్య కుటుంబాలతోపాటు రైతులపై పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ మేరకు నోయిడా ఫేజ్?-1 విమానాశ్రయాన్ని శనివారం ప్రారంభించిన మోదీ, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యం!"సమాజ్‌వాదీ పార్టీ నోయిడాను దోపిడీకి ఏటీఎంలా మార్చింది, కానీ నేడు బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీ అభివృద్ధికి చోదక శక్తిగా మారుతోంది. డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యమైంది" అని అన్నారు. 2004 నుంచి 2014 వరకు నిలిచిపోయిన విమానాశ్రయ ప్రాజెక్టును ఆలస్యం చేసినందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలను ఆయన విమర్శిస్తూనే, చివరకు దానికి శంకుస్థాపన చేసి, కార్యరూపం దాల్చినందుకు బీజేపీ -ఎన్డీఏ ప్రభుతాన్ని ప్రశంసించారు.గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం, గత ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వం ఈ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడానికి కూడా అనుమతించలేదు. 2004 నుంచి 2014 వరకు ఇది ఫైళ్లలోనే మరుగునపడిపోయింది. సమాజ్‌వాదీ పార్టీ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఏ పనీ జరగనివ్వలేదు.కానీ బీజేపీ - ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపన జరిగింది, ఇప్పుడు విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం. అంతేకాకుండా, దేశంలోని రెండు ప్రధాన సరుకు రవాణా కారిడార్లు దాద్రీలో కలుస్తాయి, దీనివల్ల ఈ ప్రాంతానికి అనుసంధానం మెరుగుపడుతుంది" అని ఆయన అన్నారు.మూఢనమ్మకాలు, రాజకీయ భయం కారణంగా!

## అమెరికా- ఇరాన్ యుద్ధానికి నెల రోజులు





**ఇరాన్‌పై అమెరికా:** - ఇజ్రాయెల్ యుద్ధం మొదలై నెల రోజులు గడిచిపోయాయి. ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని అమెరికా - ఇజ్రాయెల్ హత్య చేయడంతో మొదలైన ఈ సైనిక ఘర్షణ ఇంకా కొనసాగుతోంది. అయినా ఇప్పటిదాకా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్దేశించిన లక్ష్యాలేవీ నెరవేరలేదు. ట్రంప్ అంచనాలను మించిన రేంజులో ఇరాన్ సైన్యం ప్రతిఘటిస్తుండటం వల్లే ఈ పరిస్థితి నెలకొందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. ఇంతకీ మార్చి 25న ట్రంప్ ప్రకటించిన 5 యుద్ధ లక్ష్యాలు ఏమిటి? త్వరలోనే యుద్ధాన్ని ముగిస్తామని మార్చి 28న అమెరికా ప్రెసిడెంట్ ఎందుకు ప్రకటించారు గత నెల రోజుల యుద్ధంలో అమెరికా ఏం సాధించింది లక్ష్యాలను పూర్తిగా సాధించకుండానే యుద్ధాన్ని ముగించే తొందరలో అమెరికా ఎందుకుంది

## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్‌లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించను ంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు : ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించే ందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్? పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నా రు. ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం : ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా మని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ - 'తొలి ముద్ద'ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డిఅద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు : ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.




## ఏపీకి అమరావతి మాత్రమే రాజధాని



**అమరావతి, మార్చి 28:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిం దన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం పవన్ అసెంబ్లీలో మాటా ్లడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్‌లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించను ంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు : ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతం లో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని



, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నపట్టి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు.

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్' రాజకీయాలు

**- బంగాల్ నుంచి టీఎంసీని తొలగించండి:**

**బంగాల్ :** బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్? షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పోలిటిక్స్) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. "ఇక ఎస్ఐఆర్ విషయానికి వస్తే, కేవలం బంగాల్‌లోనే న్యాయాధికారులను నియమించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ఐఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారు.దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా"



# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**- ఉద్యమనేత ఎన్ టి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామన్న నాయక్**



**మహబూబాబాద్ జిల్లా మార్చి 28 మహతి న్యూస్ ప్రతినిధి:-** గూడూరు మండలం లోని ఏపూరు గ్రామం టేకులతండాకు చెందిన కాంగ్రెస్ మండల యూత్ నాయకులు అవుల సందీప్ రెడ్డి గారి తల్లి ఆవుల రామ (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమ కారుడు ఎన్టివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచరు వారి కుటుంబనికి 50 కిలోల బియ్యని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబానికి ఎన్నివేళల అండగా ఉంటానని మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ చందా, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బానోత్ ఈశ్వర్ మాజీ వార్డు సభ్యులు బానోత్ జయరాం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ చందు నాయక్ అజ్మీరా ఈశ్వర్ యూత్ నాయకులు బానోత్ తరుణ్ వంకుడోత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు....

# పదవి విరమణ పొందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ దంపతులను సన్మానం.

**- బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ బృందం**





**హనుమకొండ జిల్లా మార్చ్ 28 మన మహతి న్యూస్ ప్రతినిధి :** హనుమకొండ జిల్లా లో పదవీ విరమణ పొందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ దంపతులను బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా బొకేతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, ఏ ఆర్ నాయక్, మూడు భర్తీయానాయాక్ , పాడ్యా గాంగు నాయక్, బానోత్ తర్పిత, మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్, అనసూయ జగ్రామ్ నాయక్, నునావత్ జవహర్ లాల్, పోరిక రమేష్, మూడు రమేష్ నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్, భూక్య శ్రావణ్ కుమార్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది...

# గురునాథ్ రెడ్డి పై అట్రాసిటీ తో పాటు పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.

**- జిల్లా ఎస్పీ. మరియు సి డబ్ల్యూ సి చైర్మన్ లకు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నాయకులు.**





**మన మహతి న్యూస్ ప్రజనిది** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని మోమిన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు స్వామి చేసిన అసభ్య ప్రవర్తనను సీసీ కెమెరాలో రికార్డు చేసి ఆ అమ్మాయి ముఖాన్ని బ్లర్ చేయకుండా పదవ తరగతి అబ్బాయిలకు,సోషల్ మీడియాలో వైరల్ చేసి ఆ అమ్మాయి వ్యక్తిగత ప్రైవసీకి భంగం కలిగించడంతోపాటు, అమ్మాయి భవిష్యత్తును నాశనం చేసేవిధంగా వ్యవహరించినా అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గుర్నాథ్ రెడ్డిపై కూడా ఫోక్సో కేసును మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రజా సంఘాలుగా డిమాండ్ చేస్తూ జిల్లా పోలీసు అధికారి కి, జిల్లా సి. డబ్ల్యూ.సి చైర్మన్ కి ఫిర్యాదులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తల్వార్ నరేష్ రవికుమార్ లు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చాటిన. క్రీడాకారులకు. సర్టిఫికెట్ అందజేత

**మన మహతి న్యూస్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా** ఇంద్రపాల్ నగర్ లో ఈ నెల 1 నుండి 3 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా, మహబూబ్నగర్ జిల్లా బాలురు జట్లు పాల్గొని, పొందిన సర్టిఫికెట్స్ ను ఈ నెల 28న మక్తల్ ఎం జె పి( ఓల్డ్) బాలుర గురుకుల పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, మక్తల్ ఎస్సై 2 ఆచారి ,24 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. అలాగే నారాయణపేట జిల్లా నుండి జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన ఎం జె పి విద్యార్థి గుంతల రాజేష్ ను, మహబూబ్నగర్ జిల్లా నుండి ఎంపికైన డి. బీమ్ (దేవరకద్ర)ను సన్మానించి, అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాలురు ఏప్రిల్ 12 నుండి 14 వరకు తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు.



పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నల్లారెడ్డి, పి ఈ టి స్వప్న బి.గోపాలమును, ఎస్సై 2 ఆచారిని ఘనంగా సన్మానించి వారు మాట్లాడుతూ గోపాల్ సార్ సహకారంతో మా పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి వివిధ క్రీడలలో పాల్గొంటున్నారని, క్రీడలలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, క్రీడల వలన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని, గోపాల్ సార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నల్లారెడ్డి, పి ఈ టి స్వప్న, వార్డెన్ రాఘవాచారి , గుంతలి శివకుమార్ క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అపర సంజీవినిలా 108 అంబులెన్స్ సేవలు

**- జిల్లా వ్యాప్తంగా ప్రమాద బాధితులను సకాలంలో ఆదుకుంటున్న 108 అంబులెన్సులు**

**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట.జిల్లా**

ప్రజలు ఉచిత 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి-సునీల్ కుమార్( జిల్లా మేనేజర్)

గత11 నెలలో లబ్ధిదారులు:81540 నారాయణపేట జిల్లా: ఆపదలో ఉన్నప్పుడు ఆప్తులు బంధువులు వస్తారో ం రో తెలియదు కానీ 108 అంబులెన్స్ మాత్రం ఖచ్చితంగా వస్తున్నాయి-ఎవరైనా ప్రమాద బాధితులు అత్యవసర పరిస్థితిలో 108 కి కాల్ చేసినప ?పుడు మేమున్నామంటూ భరోసానిస్తూ సంఘటన స్థలానికి వచ్చి బాధితులని సకాలంలో ఆసుపత్రికి తరలిస్తున్నాయి-రోడ్డు ప్రమాదం,పురిటి నొప్పులు, చాతి నొప్పి, ఫిట్స్, పాయిజన్, పాముకాటు, స్ట్రోక్ ఇంకేమైనా ప్రమాదం జరిగి అత్యవస రమైతే ఒక్క ఫోన్ చేస్తే అంబులెన్స్ మీ ముందుంటుంది. వారిసేవలతో ప్రాణాలు పోసుకున్నవారు ఎందరో ఉన్నారు. ప్రమాద బాధితులకు సంజీవినిల 108 అంబులెన్స్లు సేవలందిస్తున్నాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 71 108 అంబులెను సేవలందిస్తున్నాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాల్ చేసిన 15 నిమిషాల లోపల సంఘటన స్థలానికి



చేరుకుంటున్నాయి. సకాలంలో బాధితులను అంబులెన్సుకు తీసుకోవడమే కాకుండా అంబులెన్స్ లో మినీ హాస్పిటల్ మాదిరిగా ట్రీట్మెంట్ చేస్తూ గోల్డెన్ అవర్ లో ప్రమాద బాధితులకు సరైన వైద్య సహాయాన్ని అందిస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నాయి-అంబులెన్స్ లో నిష్ణాతులైన టెక్నీషియన్లు ప్రమాద పరిస్థితిని బట్టి అవసరమైన వైద్య సహాయాన్ని అందిస్తూ ఆక్సిజన్ ని అందిస్తూ అదేవిధంగా అవసరమైన సెలైన్లు మరియు ఇంజక్షన్లు ఇస్తూ ప్రమాద బాధితులకు అదేవిధంగా ఆపదలో ఉన్న బాధితులకు భరోసాను కల్పిస్తు న్నారు. గర్భిణీ స్త్రీలకు కొన్నిసార్లు అంబులెన్స్ లో కూడా డెలివరీ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. జిల్లా ఆసుపత్రి నుంచి అత్యుత్తమ వైద్య సేవల కోసం మహబూబ్నగర్, హైదరాబాద్ ఉన్నత ఆసుపత్రులకు కూడా ఈ 108 ల ద్వారా సేవలు అందిస్తున్నారు-ఎవరికి ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తిన 108 అంబులెన్స్ ఫోన్ చేస్తే అపన హస్తం అందిస్తున్నాయి అపర సంజీవిలా ఊపిరి పోసు న్నాయి-ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 108 అంబులెన్సద్వారా అందిస్తున్న సేవలు ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్స్ వివరాలు-1. మహబూబ్నగర్-172. నాగర్ కర్నూల్ -193. నారాయణపేట్-114. గద్వాల్-115. వనపర్తి-13మొత్తం-71

# మాజీ ఎంపీపీ లింగప్ప పై దాడి యత్నం గూడెం శ్రీనివాసులు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల మాజీ ఎంపీపీ లింగప్ప పై హత్యాప్రయత్నం అత్యంత హేయమైన చర్య: నిందితులను వెంటనే అరెస్టు చేయాలి -- గూడెం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు, మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీమాల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్పపై జరిగిన అమానుష దాడిని మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గూడెం శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న ఒక మాజీ ప్రజాప్రతినిధిపై నిందితులు సంజీవరెడ్డి గౌడ మరియు బసవరాజప్ప గౌడలు పథకం ప్రకారం దాడి చేసి, తల పగలగొట్టి హత్య చేయడానికి ప్రయత్నించడం అరాచకానికి పరాకాష్ట అని మండిపడ్డారు.గూడెం శ్రీనివాసులు

తక్షణ అరెస్టు: లింగప్ప పై భౌతిక దాడికి పాల్పడిన నిందితులు సంజీవరెడ్డి గౌడ, బసవరాజప్ప గౌడలను పోలీసులు వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి.కఠిన చర్యలు: దళితులపై జరుగుతున్న ఇటువంటి దాడులను అరికట్టడానికి నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యాప్రయత్నం కేసులు నమోదు చేయాలి.భద్రత: బాధితుడు లింగప్పకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆయన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలి.రాజ్యాంగం కల్పించిన హక్కులతో జీవిస్తున్న ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలపై పెత్తందారీ వర్గాలు ఇలాంటి దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయకుంటే మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని




అన్నారు
ఈ కార్యక్రమంలో
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునెప్ప
జిల్లా ఉపాధ్యక్షుడు పాలెం వెంకటయ్య
డీలర్ శ్రీనివాసులు
ఆర్గనైజేషన్ సెక్రెటరీ బండారు చంద్రశేఖర్
జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర కృష్ణ
కృష్ణ మండల్ అధ్యక్షుడు అనిల్ కుమార్
కృష్ణ మండల్ ఉపాధ్యక్షుడు భీమేష్
కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ కుమార్

# దేశ రక్షణలో బాగస్వాములు కావాలనుకుంటున్నారా.. అయితే ఇండియన్ ఆర్మీలో చేరండి.

**- భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 రిక్రూట్మెంట్.**
**- అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని**
**- సద్వినియోగం చేసుకోవాలి:**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, మార్చ్ 28,మన మహతి న్యూస్ :** భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు.అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ



పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు.


దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు.

విద్యార్హతలు:- అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.- 5 ప్రధాన విషయాలలో మొత్తం 45% మార్కులు ఉండాలి.- ప్రతి విషయానికి కనీసం 33% మార్కులు తప్పనిసరి.అర్హతలు:- వయస్సు: 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.- ఎత్తు: ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయి. ఛాతి కొలత: కనీసం 77 సెం.మీ (విస్తరణతో 82 సెం.మీ వరకు).

# భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు గుండ్ల సింగారం దేవాలయంలో

- ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక లైవ్
- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





**హనుమకొండ జిల్లా మార్చి 27 మన మహతి న్యూస్ ప్రతినిధి:** గుండ్ల సింగారం గణేష్ నగర్ ఆలయంలో శ్రీ సీతారామచంద్ర వారి కళ్యాణం లో భాగంగా హనుమకొండ జిల్లా 2వ డివిజన్ గుండ్ల సింగారం గణేష్ నగర్లో శ్రీ రాములవారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి చింతలపూడి చంద్రశేఖర్ సంధ్య, చక్రపాణి కవిత , శశిధర్ లత, లక్ష్మీనారాయణ లావణ్య, రాజయ్య సుజాత ,అశోక్ ఉమా, సురేంద్ర చారి అను ,సదానందం రజిత, సత్యనారాయణ, రమేష్, లావుడియా పల్లవి రాజు నాయక్, వనిత, సౌందర్య కాంతి, కమల, రాధిక, సరిత, సునీత, రాజేశ్వరి, కమల, రజిని, రజిత, భారతి, చంద్రకళ, సునీత, భారతి, రాజేశ్వరి, సునీత, బోడ బాలమణి, నవ్య, శారద రవి, సురేష్, రంగ, గ్రామ ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో రాజేష్, అభిలాష్, పూజిత కుమార్, హేమంత్ ,పవన్ ,చరణ్ తేజ, విష్ణువర్ధన్ ,సురేష్ బాబు, భక్తులు పాల్గొన్నారు....

# సంగారెడ్డి రాజీవ్ పార్క్ లో స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.


- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, అదనపు కలెక్టర్ మాధురి.





**సంగారెడ్డి, మార్చ్ 28,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజేఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు. స్పోర్ట్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కూడా కేటాయించినట్లు వెల్లడించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు. స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సిలర్ లు శ్రీకాంత్ , రమేష్, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అభివృద్ధికి నిధుల కోసం ఎమ్మెల్యే వరుస విజ్ఞప్తులు.


CHINTA PRABHAKAR
Member of Legislative Assembly
(39-Sangareddy) Telangana

Residence :
H.No. 4-1-1/8/5
S S Enclave, Sadasivpet,
Dist. Sangareddy,
Telangana - 502291.
Phone : 9949252626
Email : chintaprabhakar5657@gmail.com

To
Smt. D. Anasuya Seethakka
Hon'ble Minister for Panchayat Raj & Rural Development
(Including Rural Water Supply),
Women & Child Welfare
Government of Telangana

Lr. No: 103/SRD/2026, Date25.03.2026.

Sub: Request for re-sanction and release of SDF & MRR funds for road works in Sangareddy Assembly Constituency – Reg.

@@@@@

Respeacted Madam,

I respectfully submit that in Sangareddy Assembly Constituency, under SDF, BT road works were sanctioned for 27 projects across 4 mandals with a total allocation of ₹29.33 crores. Out of these, 6 projects have been completed, while 21 projects were cancelled. I kindly request that these cancelled works be re-sanctioned so that the remaining BT road projects can be completed, improving connectivity in the constituency.

Further, under MRR funds, 17 projects were sanctioned across the 4 mandals with an allocation of ₹10.00 crores. Out of these, only 5 projects are currently in progress, while the remaining works could not proceed due to pending bills. Consequently, many of these works were cancelled. I request that necessary action be taken to clear pending bills and re-sanction the cancelled works so that the projects can resume and be completed without further delay.

I humbly request your kind intervention to release the pending funds and re-sanction the cancelled projects under both SDF and MRR schemes to ensure timely completion of important road infrastructure works for public benefit.

I, therefore, request the Hon'ble Minister Garu, to kindly consider the same and take necessary action, for which act of kindness, I shall be ever grateful to you.

Thanking you Madam,

Yours Sincerely,

(CHINTA PRABHAKAR)



**సంగారెడ్డి,మార్చ్28,మన మహతి న్యూస్ :**సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి చెందిన పలు శాఖల మంత్రులకు వరుసగా లేఖలు రాసి కీలక నిధుల మంజూరు కోరారు. మొదటగా, సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న మినీ హజ్ హౌస్ పూర్తి చేయడానికి అదనంగా రూ.2 కోట్లు మంజూరు చేయాలని మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ గారిని కోరారు. ప్రారంభంలో మంజూరైన నిధులు పూర్తిగా వినియోగించినప్పటికీ, పెరిగిన వ్యయాల కారణంగా ఇంకా నిధులు అవసరమని పేర్కొన్నారు.అలాగే, సదాశివపేట మండలంలో నిర్మాణంలో ఉన్న కొత్త వీూా భవన పనులు పూర్తిచేయడానికి అదనంగా రూ.1 కోటి మంజూరు చేయాలని పంచాయతీరాజ్ ఒ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఱ. అనసూయ సీతక్క గారికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు.
ఇంకా, సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి ూణఖీ, వీ== నిధులను తిరిగి మంజూరు చేసి విడుదల చేయాలని కూడా కోరారు. 27 రహదారి ప్రాజెక్టుల్లో కేవలం 6 మాత్రమే పూర్తవగా, మిగిలినవి రద్దయ్యాయని, అలాగే వీ== కింద అనేక పనులు పెండింగ్ బిల్లుల కారణంగా నిలిచిపోయాయని వివరించారు.ఈ నేపథ్యంలో, పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి రద్దయిన పనులను తిరిగి మంజూరు చేస్తే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ మూడు ప్రధాన అంశాలపై నిధులు మంజూరైతే సంగారెడ్డి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, పరిపాలన సేవలు మరియు సామాజిక సదుపాయాలు మరింతమెరుగుపడనున్నాయి.

# కిన్నెరసాని క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు ఎంపికలు

**మార్చి చివరికి ఐదో తరగతిలో ప్రవేశాలు**
**ఉమ్మడి జిల్లా నుండి 105 మంది బాలురు పాల్గొన్నారు**





**పాలంచ రూరల్ న్యూస్**
ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ మరియు డిప్యూటీ డైరెక్టర్ అశోక్ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ప్రభుత్వ గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో శనివారం స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు 4వ తరగతి విద్యార్థులకు 9 రకాల బ్యాటరీ టెస్టులు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈరోజు జరిగిన తుది ఎంపికలకు సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎస్ చంద్రమోహన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి నాలుగో తరగతి చదువుతున్న 105మంది గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ నెలలో నిర్వహించిన ఫైనల్ టెస్ట్ ఎంపికలో సెలక్షన్ అయిన విద్యార్థులను 1:2 ప్రకారం 105 మంది పాల్గొన్నారు. మార్చి చివరికల్లా ఐదో తరగతిలో ప్రవేశాలు తీసుకుంటామని ట్రైబల్ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు తెలిపారు. ఈ బ్యాటరీ టెస్ట్ ఎంపికలలో సహాయ క్రీడల అధికారులు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, శంకర్(ఖమ్మం ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చందు, పిడి బాలసుబ్రమణ్యం, శ్రీనగేష్, రామారావు, రమేష్, రాంబాబు,గోపాల్, మోతిలాల్,హత్తి రామ్, పిఈటిలు రాంబాబు అంజయ్య ముత్తయ్య సంపత్ కృష్ణవేణి, కోచెస్, వాసు, ప్రసాద్, జంజిత్ మండల్ మరియు పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బాలు సిబ్బంది శంకర్, ఇంగ్లీష్ బాలు నాయక్, భగవాన్ దాస్, కోటేశ్వరరావు, సుక్కు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అమరావతికి చట్టబద్ధత కల్పించి శాశ్వత రాజధానిగా చేయాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మాన ప్రవేశం పెట్టిన

- ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలిపిన!
- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత - మెహర్ బాబా!



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్,మార్చి. 29**
అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మాన ప్రవేశం పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రతిపక్ష, ప్రజాపక్ష,సామాజికవేత్త,మెహర్ బాబా గతంలో అమరావతి కోసం మట్టి నీళ్లను సేకరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారితో అమరావతిని శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అమరావతిలో రాజధాని ఉండటం ఎంతో గర్వకారణమని సంతోషించిన నేపథ్యంలో గత ప్రభుత్వం 3 - రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధి ని మరచిన విషయాలను దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఈ మంచి కూటమి ప్రభుత్వంలో అమరావతి రాజధాని కి చట్టబద్ధం కావాలని ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన,ఏ ప్రభుత్వాలు వచ్చినా అమరావతి రాజధాని మార్చటానికి సంబంధం లేకుండా ఆంధ్ర ప్రదేశ్ కి ఒకటే రాజధాని ఉండాలని మంచి అభిప్రాయంతో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత మెహర్ బాబా

## తిరువూరు నగర పంచాయతీలో అవినీతి అక్రమాలు - పశువుల సంత పబ్లిక్ పరంగా పాట జరగాలి


- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా డిమాండ్స్!




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 29**
ప్రభుత్వ కార్యాలయాల్లో నాలుగు గోడలకు పోస్టర్లు వేయటం కాదు!
4 - గోడల మధ్య నలుగురు అధికారులు చర్చించుకోవడం కాదు!
పశువుల సంత అంటే నగర పంచాయతీలో మాత్రమే జరిగేది కాదు!
తెలుగు రాష్ట్రాల మధ్య జరిగే వ్యాపారము!
నియోజవర్గంలో ఉన్న కొంతమందికైనా తెలియాలి!
పక్కా ప్లాన్ తోనే అధికారులు పాటదారులు - కుమ్మక్కుతో జరిగిన పశువుల సంత పాట!
వారు పాడిన పాట ఆ డబ్బులు ఒక సామాజిక వేతగా నేను ఇస్తాను నాకు ఇవ్వగలరా?
గత కొంతకాలము నుండి లోకల్ వ్యక్తుల సహకారముతో !
తెలంగాణ వారికి నిధులను దోచిపెడుతున్న స్థానికులు - స్థానిక అధికారులు !

## జక్లేర్ గ్రామంలో.రోడ్ల పైనే మురుగు నీరు.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మండల కేంద్రంలో. జక్లేర్ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. సరైన కాల్వ లేకపోవడంతో ఇళ్లల్లోని మురుగు రోడ్లపైకి చేరుతోంది. దీంతో ఊరంతా దుర్వాసన వెదజల్లుతూ, ప్రజలు రోగుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## గిరిజన ఇంజనీరింగ్ శాఖ బృందానికి ఎస్పీ అభినందనలు



**మన మహతి న్యూస్ భద్రాచలం** భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రాజెక్ట్ అధికారి రాహుల్ సూచనల మేరకు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ చేపట్టిన పలు బ్రిడ్జిలు మరియు బీటీ రోడ్ల నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా, మార్చి 15 లోపు విజయవంతంగా పూర్తి చేయడం పట్ల జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌తో పాటు ఇంజనీర్ల బృందం కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన భౌగోళిక పరిస్థితులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ పనులను సమయానికి పూర్తి చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులతో ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, స్థానిక గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని అధికారులు తెలిపారు.

# జాతీయ సదస్సులో సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల విజయం


**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

మహబూబాబాద్‌లోని ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో జంతుశాస్త్రం, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జీవ విజ్ఞాన శాస్త్రాలలో అంతరశాఖ పరిశోధనలపై రెండు రోజుల జాతీయ సదస్సు మార్చి 25, 26 తేదీలలో ప్రధాన మంత్రి ఉన్నత విద్యా అభివృద్ధి పథకం మరియు తెలంగాణ ఉన్నత విద్యామండలి సహకారంతో నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. జీవ విజ్ఞాన శాస్త్రాలలో కొత్త ఆవిష్కరణలు, అంతరశాఖ పరిశోధన ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణపై విస్తృత చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన చిత్ర ప్రదర్శన తయారీ మరియు పరిశోధన పత్రాల సమర్పణ పోటీలలో సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. చిత్ర ప్రదర్శన తయారీలో కుమారి ఎం. నిఖిల (చివరి సంవత్సరం బీఎస్సీ జంతుశాస్త్రం) మొదటి స్థానం, కుమారి యం. ఝాన్సీ (చివరి సంవత్సరం బీఎస్సీ జంతుశాస్త్రం) రెండో స్థానం సాధించారు. పరిశోధన పత్రాల సమర్పణలో కుమారి సిహెచ్. మేఘన (మూడవ సంవత్సరం బీఎస్సీ జంతుశాస్త్రం) మొదటి స్థానం, కుమారి ఎన్. సుస్మిత (చివరి సంవత్సరం బీఎస్సీ జంతుశాస్త్రం) రెండో స్థానం గెలుచుకున్నారు.సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ ఎస్. వెంకటాచారి,



సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ వి.దేవేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారద విద్యార్థులను,జూవాలాజీ అధ్యాపకులు కె. స్వర్ణలత, షాహిదా పర్వీన్ కృషిని ప్రశంసించారు.

## ఉత్సాహంగా 24 గంటలుగా కొనసాగిన సర్వారం రాముడి కళ్యాణ ఊరేగింపు



**మన మహతి న్యూస్ సుజాత నగర్**

సర్వారంలో రాములోరి కళ్యాణం కనువిందుగా జరిగిన అనంతరం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు నుండి మన సర్వారం రాముల వారి కళ్యాణానికి విచ్చేసి,చాలా ఓపికగా గత 24 గంటల ఊరేగింపు లో తమ రథాన్ని నడిపి సర్వారం కళ్యాణ రాముడు మరియు గ్రామస్థుల మనసు దోచుకున్న రాముడి ఊరేగింపు రథం యజమాని సత్యనారాయణ గారికి దేవాలయ కమిటీ,ఉద్యోగులు గ్రామస్థుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగినది. కనీవిని ఎరగని నీతిలో జరిగిన ఊరేగింపుకు భక్తులందరూ పాల్గొని తరించారు. ఈ ఊరేగింపుసహకరించిన ప్రజా ప్రతినిధులకు గ్రామ పెద్దలకు ప్రజాప్రతినిధులకు అన్ని వర్గాల ప్రజలకు ఆలయ పాలకమండలి ధన్యవాదాలు తెలిపారు

# ప్రాణదాతల నిజాయితీ: క్షతగాత్రుడి బంగారు గొలుసు అప్పగింత

**- ఆపదలో అండగా నిలిచిన కీసర 108 సిబ్బంది**
**- రెండు తులాల గోలుసు, మొబైల్ ఫోన్‌ను కుటుంబ సభ్యులకు అందజేత**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట, మార్చి 28**

ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలిచే 108 సిబ్బంది, తాజాగా తమ నిజాయితీని చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడికి చెందిన విలువైన వస్తువులను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

**ప్రమాదం జరిగిన తీరు:**

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూముకుంట పరిధిలో ఓ యువకుడు తన బైక్‌పై శామీర్‌పేట వైపు వెళ్తుండగా, ఒక్కసారిగా వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆ యువకుడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. సమాచారం అందుకున్న కీసర 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి



చేరుకున్నారు.

**సమయస్ఫూర్తి.. నిజాయితీ:**

అంబులెన్స్ ఈ.ఎమ్.టి చిత్రం రవి, పైలట్ వరప్రసాద్‌లు క్షతగాత్రుడికి అంబులెన్స్‌లోనే ప్రాథమిక అత్యవసర చికిత్స అందిస్తూ సత్వరమే నగరం వైపు ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో సదరు యువకుడి వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు, మరియు మొబైల్ ఫోన్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే యువకుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, వారు ఆస్పత్రికి చేరుకోగానే సదరు విలువైన వస్తువులను సురక్షితంగా వారికి అప్పగించారు.

**అభినందనల జల్లు:**

తీవ్ర ఆందోళనలో ఉన్న తమకు అండగా నిలిచి, ప్రాణాలను కాపాడటమే కాకుండా.. విలువైన సొత్తును నిజాయితీగా అప్పగించిన 108 సిబ్బంది రవి, వరప్రసాద్‌లకు యువకుడి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి వృత్తి ధర్మాన్ని, నిజాయితీని చూసి స్థానికులు, తోటి సిబ్బంది ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## పెద్ద తండాలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** సర్పంచ్ లావుడ్య పూర్ణ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద తండా గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మేళతాళాల నడుమ వందలాది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం శ్రీ సీత సమేత రామచంద్రమూర్తి వారి ఊరేగింపు ఆలయం నుండి గ్రామమంతా వైభవంగా నిర్వహించగా, ఆడపడుచులు, యువకులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ పెద్దలు, మహిళలు, ముఖ్యంగా యువకులు అందరూ అందించిన సహకారం అభినందనీయం అని సర్పంచ్ లావుడ్య పూర్ణ గారు తెలిపారు. అలాగే గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమం, ప్రతి ఉత్సవాన్ని ఇలాగే ఐక్యతతో నిర్వహిస్తూ పెద్ద తండా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ గారు పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి 3- సెంట్లు స్థలం ఇవ్వాలని - సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో

**విస్సన్నపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా !**
**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మార్చి. 29**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో విస్సన్నపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద విస్సన్నపేట పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి 3-సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని పెద్ద ఎత్తున అర్హులైన పేదలతో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నాకు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మరసకట్ల త్యాగరాజు అధ్యక్షత వహించగా ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి శంకర్ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటున్నర మాత్రమే ఇళ్ల స్థలం ఇచ్చిందని అది ఏమాత్రం సరిపోదని నేను అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో 3-సెంట్లు పట్టణాల్లో 2-సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రజలకు వాగ్దానం చేశారని గత సంవత్సరంలో ఆ విధంగా జీవో ఇచ్చారని కానీ

ఆ జీవన అమలు చేయకుండా అర్హులైన వారికి ఎల్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు



కాలం అయినా ఇంకా కాలయాపన చేస్తూ జరుకులు పెడుతున్నారని కనుక వెంటనే విస్సన్నపేట మండలంలో అర్హులైన వారిని గుర్తించి వారందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5.లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని లేనిచో తాసిల్దార్ కార్యాలయం ముందు 36.గంటల రిలే నిరాహార దీక్షలు చేస్తామని దోనేపూడి శంకర్ పేదల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ పార్టీ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి తూము కృష్ణయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిలుకూరి వెంకటేశ్వరరావు,డిహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు బుట్టి రాయప్ప,విసన్నపేట సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు,ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నందికొల్ల రాజేష్,పితాని నాగేశ్వరరావు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరువూరు పట్టణ పరిధిలో జూదం నిర్వహిస్తున్న వ్యక్తులపై తిరువూరు పోలీసులు ఆకస్మిక దాడి

**- నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీస్ !**

**మన మహతి ప్రతినిధింభ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,మార్చి. 29**

తిరువూరు పట్టణ పరిధిలో జోధము నిర్వహిస్తున్న వ్యక్తులపై తిరువూరు పోలీసులు అకస్మిక దాడి



శనివారం మధ్యాన్నం సమయంలో తిరువూరు పోలీస్ స్టేషన్‌కు అందిన రహస్య సమాచారము మేరకు సబ్ ఇన్స్పెక్టర్ రాజు తిరువూరు సిబ్బంది సహాయంతో తిరువూరు పట్టణం చీరాల సెంటర్ వద్ద గల ఖాళీ స్థలంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.దాడి సమయంలో కొందరు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన కోతముక్కజూ దంను,డబ్బులు పణంగా పెట్టి ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులను చూసి కొందరు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించగా,వెంటపడి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడిపట్టుబడిననేరస్థలం నుండి మొత్తం రూ.8,400/- నగదు మరియు 52.పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.సదరు వ్యక్తులపై జూదం నిర్వహించినందుకు సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసినట్లుగా వెల్లడించిన పోలీసు అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన తిరువూరు పోలీస్ అధికారులు పట్టణంలో లేదా గ్రామాలలో ఎవరైనా జూద కార్యకలాపాలు నిర్వహించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తిరువూరు పోలీసులు సూచించారు. జూదం సామాజిక మరియు కుటుంబ సమస్యలకు దారితీస్తుందని ప్రజలు దూరంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకులం ప్రిన్సిపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ

**మన మహతి న్యూస్ భద్రాచలం**

స్థానిక బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన జి విజయనిర్మల గారిని టిఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ తరపున కలసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లవేళలా సంఘం తోడుగా ఉంటుందని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని, సర్వీస్ సంబంధించిన సమస్యలలో అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మండల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, సంఘ సీనియర్ నాయకులు ఎస్ ఎన్ వి ఆర్ శ్రీనివాస్, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కె సైదులు, సాంస్కృతిక కమిటీ మండల కన్వీనర్ పి భారతి, పాఠశాల



ఉపాధ్యాయులు నాగేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

# హోర్ముజ్ జలసంధి దాటిన మరో రెండు భారత చమురు నౌకలు.. రక్షణగా వస్తున్న నేవీ



**ఇరాన్ :** ఇండియాకు మరో గుడ్ న్యూస్. చమురు ఉన్న రెండు భారత నౌకలు హోర్ముజ్ జలసంధి నుంచి బయల్దేరాయి. వీటికి భారత నేవీ రక్షణ కల్పిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణ ంగా హోర్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. వివిధ దేశాలకు చెందిన చమురు నౌకలు జలసంధి మార్గంలో సముద్రంపై నిలిచిపోయాయి. పరిమితంగా ఇరాన్ కొన్ని నౌకలకు అనువ స్తోంది. వాటిలో ఇండియా నౌకలు కూడా ఉన్నాయి. భారత నౌకలకు ఇరాన్ ప్రత్యేక అనుమతులిస్తోంది. దీంతో కొన్ని నౌకలు ఇండియా చేరుక ుంటు న్నాయి. ఇటీవలే శివాలిక్, నందా దేవి నౌకలు ఇండియా వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే ట్యాంకర్స్ పైన్ గ్యాస్, జగ్ వసంత్ నౌకలు కూడా హోర్ముజ్ నుంచి వచ్చేశాయి. అయి నప్పటికీ ఇంకా ఇండియా నౌకలు సహా అనేక దేశాల నౌకలు సముద్రంలో అనుమతుల కోసం ఎదురు చూస్తు న్నాయి. అలాగే, ఈ మార్గం నుంచి బయ ల్దేరే నౌకలు అన్నీ ఒకే మార్గంలో వెళ్లడం లేదు. అక్కడి ఉద్రిక్త పరిస్థితులు, మార్గాలను బట్టి తమ రూట్స్ మార్చుకుని వేర్వేరు దారుల్లో ప్రయాణిస్తున్నాయి. అలాగే, అక్కడ జీపీఎస్ సేవలు కూడా అందడం లేదు. దీంతో నౌకలు కదలడం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో భారతీయ వాణిజ్య నౌకలకు రక్షణగా, ఇండియన్ నేవీకి సంబంధించిన నౌకలు సాయమందిస్తున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో భారతీయ నౌకలు మోహరించారు. మన నౌకలు సురక్షితంగా ఇండియా చేరే వరకు నేవీ నౌకలు రక్షణగా ఉంటున్నాయి. అంతర్జాతీయ నౌకా రవాణాకు సంబంధించి హోర్ముజ్ జలసంధి చాలా కీలకం. ప్రపంచంలో 20 శాతం చమురు ఈ మార్గం గుండానే వెళ్తుంది. అలాంటిది ఈ జలసంధి ఇప్పుడు మూసి ఉండటంతో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

# తల్లి చనిపోయినా బతికే ఉందని చెప్పి.. ఏడేళ్లుగా పెన్షన్ తీసుకున్న కొడుకు.. కేసు నమోదు




**ఉత్తరప్రదేశ్:** ఓ వ్యక్తి తన తల్లి ఏడేళ్ల క్రితమే చని పోయినప్పటికీ ఆమె పేరిట పెన్షన్ తీసు కున్నాడు. తల్లి బతికే ఉన్నట్లుగా తప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించి ఏడేళ్లుగా పెన్షన్ పొందుతూ వచ్చాడు. ఈవిధంగా మొత్తం రూ.44 లక్షలు కాజేశాడు. ఉత్తరప్రదేశ్ లోని మీరట్ ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. స్వాతంత్ర్య సమరయోధుడి భార్య అయిన శాంతి దేవి 2018 డిసెంబర్ 9న మర ణించారు. అయితే ఆమె కుమారుడు ప్రేమ్ సింగ్, తన తల్లి బతికే ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించాడు. ఫేక్ లైఫ్ సర్టిఫికెట్లను బ్యాంకులో సమ ర్పించి ఆమెకు వచ్చే స్వాతంత్ర్య సమ రయోధుల, డిఫెన్స్ పెన్షన్‌ను కొనసాగేలా చేశాడు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోని సకౌటి తాండా బ్రాంచ్ ఖాతా నుంచి ఏటీఎం, యూపీఐ ద్వారా మొత్తం రూ.44,38,096 విత్‌డ్రా చేశాడు. ఈ మోసం 2025 అక్టోబర్ 8న సర్ధానా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్‌కు అందిన ఒక ఫిర్యాదుతో బయటపడింది. దాంతో అప్రమత్తమైన బ్యాంకు అధికారులు ఖాతాను పరిశీలించగా అక్రమాలు వెలుగు చూశాయి. అనంతరం బ్యాంకు మేనేజర్ 2025 నవంబర్ 27న దౌరాలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు తొలుత చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదుదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు బుధవారం ప్రేమ్ సింగ్‌తో పాటు అతనికి సహకరించిన వ్యక్తులపై మోసం, ఫోర్జరీ, కుట్ర వంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసుపై దౌరాలా ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. దర్యాప్తు జరిపి నిందితులపై చట్టపరమైన చెప్పారు.

# భార్యతో అసహజ శృంగారం నేరం కాదు.. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు



**మధ్యప్రదేశ్ :** ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. భార్య 'అసహజ శృం గారం' జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయ డం చెల్లదని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలి యర్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని భిండ్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భర్త తనపై అసహజ శృం గారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడిచేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498ఏ (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేష్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు. వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణి ంచలేమని ధర్మాసనం అభిప్రాయప డింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య అత్యాచారం కాదని సెక్షన్ 375 లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టంచేసింది. అయితే వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబం ధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టివేయడానికి కోర్టు నిరాకరించింది. అసహజ శృంగార ఆరోపణ మినహా ఇతర ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్-చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ

# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు తీవ్రతరం.. అబుదాబిలో ఐదుగురు భారతీయులకు గాయాలు



**ఢిల్లీ:** గల్ఫ్ దేశాల పై ఇరాన్ క్షిపణి దాడులతో విరుచుకుపడుతున్నది. క్షిపణి శకలాలు మీద పడి యూఏఈ లోని అబుదాబి ఐదుగురు భారతీయులు గాయపడ్డారు. అబుదాబిలోని అధి, కారులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇదిలా వుంటే తమవైపు దూసుకొచ్చిన ఓ బాలిస్టిక్ క్షిపణిని గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా అడ్డుకున్నాయని, యూఏఈ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. క్షిపణి శకలా లు కెజాద్‌లోని రెండు ప్రాంతాల్లో పడటంతో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు యూఏఈ డిఫెన్స్ మినిస్ట్రీ తెలిపింది. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నది. ఈ క్రమంలో అక్కడ ఉన్న ఐదుగురు భారతీయులు గాయపడ్డారని, ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపింది. కాగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకి మరింత పెరుగుతున్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ దేశాలకు, ఇరాన్‌కు మధ్య కొనసాగుతున్న యుద్ధంలోకి తాజాగా హౌతీలు కూడా ఎంట్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. శనివారం యెమెన్ నుంచి ఓ క్షిపణి తమదేశం వైపు దూసుకొచ్చిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పేర్కొన్నది. ఇరాన్‌కు మద్దతుగల హౌతీలు దక్షిణ ఇజ్రాయెల్ పైకి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించాయని, తెలిపింది.

# 3 ప్రభుత్వ బ్యాంకులకు ఆర్బీఐ షాక్.. రూల్స్ బ్రేక్ చేస్తే ఊరుకునేదే లేదంటూ




**ఢిల్లీ:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల నాలుగు ఆర్థిక సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంది. నిబంధనలను ఉల్లంఘిం చిన ందుకు గానూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండి యాతో పాటు ఫిన్‌టెక్ సంస్థ పైన్ ల్యాబ్స్‌పై భారీ జరిమానాలు విధించింది. ఆర్బీఐ ఒక ప్రకటనలో ఈ వివరాలను స్పష్టం చేసింది. యూనియన్ బ్యాంక్‌కు 95.40 లక్షలు, సెంట్రల్ బ్యాంక్‌కు 63.60 లక్షలు, బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 58.50 లక్షల చొప్పున జరిమానాలు పడ్డాయి. పైన్ ల్యాబ్స్‌పై ?3.10 లక్షల పెనాల్టీ విధించినట్లు కేంద్ర బ్యాంకు వెల్లడించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనధికార ఎలక్ట్రానిక్ లావాదేవీల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. కొంత మంది ఖాతాదారుల అకౌంట్లలో, లావాదేవీలు జరిగిన 10 పని దినాలలోగా తిరిగి డబ్బులు జమ చేయడంలో విఫలమవడంతో ఆర్బీఐ నిబం ధనలను ఉల్లంఘించింది. అంతేకాకుండా, కిసాన్ క్రెడిట్ కార్డ్ అకౌంట్ల సిస్టమ్ ఆధారిత అసెట్ క్లాసిఫికేషన్ ప్రక్రియలో కూడా నిబంధనలను బ్యాంక్ పాటించలేదు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కేవైసీ (నో యువర్ కస్టమర్) నిబంధనలు పాటించనందుకు జరిమానా పడింది. నిర్దిష్ట గడువులోగా కొందరు కస్టమర్ల కేవైసీ రికార్డులను సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీకి అప్‌లోడ్ చేయడంలో బ్యాంక్ విఫలమైంది. కొన్ని సందర్భాల్లో, ఖాతాదారులకు ఇప్పటికే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లు ఉన్నప్పటికీ, వారికి మళ్లీ అవే ఖాతాలను తెరిచింది. ఆర్బీఐ మార్గదర్శకాలను అతిక్రమించినట్లు కేంద్ర బ్యాంకు పేర్కొంది. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కొన్ని ప్రాధాన్య రంగ రుణ ఖాతాలపై అనధికారికంగా యాడ్-హాక్ సర్వీస్ ఛార్జీలు, ఇన్‌స్పెక్షన్ ఛార్జీలు, ప్రాసెసింగ్ ఛార్జీలు వసూలు చేసినందుకు జరిమానా విధించారు. అంతే కాకుండా, గడువు ముగిసిన టర్మ్ డిపాజిట్ రసీదులకు సంబంధించి తిరిగి చెల్లించాల్సిన వడ్డీని కూడా విఫలమైంది.

# తండ్రైన పోలీస్ అధికారిని హత్య చేసిన పోలీస్ కుమార్తె.. భర్త ఫిర్యాదుతో అరెస్ట్



**ముంబై:** ప్రియుడితో పెళ్లికి నిరాకరించిన తండ్రైన పోలీస్ అధికారిని పోలీస్ కుమార్తె హత్య చేసింది. ఆ తర్వాత పోలీస్ వ్యక్తిని పెళ్లాడింది. అయితే మూడేళ్లకే వారి వివాహ బంధం బీటలు వారింది. ఈ నేపథ్యంలో పోలీస్ భర్త అసలు గుట్టును రట్టు చేశాడు. మహారాష్ట్రలోని చంద్ర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 45 ఏళ్ల జయంత్ బల్లావర్ పోలీస్ అధికారి. పోలీస్ అయిన ఆయన కుమార్తె ఆర్య, పోలీస్ శిక్షణ పొందుతున్న ఆశిష్ ప్రేమించుకున్నారు. అయితే వీరిద్దరి సంబంధాన్ని తండ్రి జయంత్ నిరాకరించాడు. ఈ నేపథ్యంలో ఆయన అడ్డు తొలగించుకునేందుకు వారిద్దరూ కలిసి కుట్ర పన్నారు. కాగా, 2023 ఏప్రిల్ 25న పోలీస్ అధికారి జయంత్ డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. పోలీస్ అయిన కుమార్తె ఆర్య, విషం కలిపిన మిల్క్‌షేక్ ఆయనకు ఇచ్చింది. అది తాగిన జయంత్, చంద్రపూర్‌లోని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కళ్లు తిరగడంతో కుప్పకూలి మరణి ంచారు. అయితే అనారోగ్యం వల్ల ఆయన ఆకస్మికంగా చనిపోయినట్లు పోలీస్ అధి కారులు భావించారు. జయంత్ మృతిపై ఎవరికీ అనుమానం కలుగకపోవడంతో ఈ కేసును మూసివేశారు. మరోవైపు తండ్రి మర ణం తర్వాత ఆర్య, ఆశిష్ పెళ్లి చేసుకు న్నారు. అయితే వారి బంధం ఎంతో కాలం నిలువలేదు. క్రమశిక్షణారాహిత్యం, దుష్ప్రవర్తన కారణంగా పోలీస్ శిక్షణ నుంచి ఆశిష్‌ను తొలగించారు. ఆర్య తన పుట్టింటిలోనే నివసించడంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువయ్యాయి. అయితే ఈ పరిణామాల నేపథ్యంలో గత వారం ఆశిష్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. మూడేళ్ల కిందట తన భార్య విషం కలిపిన మిల్క్‌షేక్ ఇచ్చి పోలీస్ అధికారి అయిన తండ్రిని హత్య చేసిందని ఆరోపించాడు. తమ పెళ్లి కోసం ఆమె ఈ కుట్రకు పాల్పడిందని, బంధువు ద్వారా విషం కొనుగోలు చేసిందని చెప్పాడు. కాగా, ఇది తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఆశిష్ ఆరోపణలపై దర్యాప్తు చేయగా అది నిజమని తేలింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలైన ఆర్య, ఆశిష్‌తో పాటు ఆమె కజిన్ అయిన 22 ఏళ్ల చైతన్య, విష పదార్థం సరఫరా చేసిన మరో వ్యక్తితో సహా నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో సంబంధం నేపథ్యంలో.. ప్రభుత్వ, పార్టీ పదవులకు రూపాలీ రాజీనామా




**ముంబై:** పలువురు మహిళలపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో సంబంధంపై విమర్శల నేపథ్యంలో ప్రభుత్వ, పార్టీ పదవులకు రూపాలీ చకాన్కర్ రాజీనామా చేశారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) మహారాష్ట్ర మహిళా విభాగం అధ్యక్ష పదవికి శుక్రవారం రాజీనామా సమర్పించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధ్యక్షురాలు సునేత్ర పవర్‌తో చర్చించిన తర్వాత ఎన్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలి పదవికి రాజీనామా సమర్పించా' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, అశోక్ ఖరత్, ఆయన ఆలయ ట్రస్ట్‌తో ఉన్న సంబంధాలు వెలుగులోకి వచ్చిన తర్వాత మార్చి 20న మహారాష్ట్ర రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్ష పదవి నుంచి రూపాలీ తప్పుకున్నారు. సీఎం ఫడ్నవీస్ సూచన మేరకు ఆ పదవికి చేసిన రాజీనామా లేఖను కూడా డిప్యూటీ సీఎం సునేత్ర పవర్‌కు ఆమె అంద జేశారు. అశోక్ ఖరత్ ఆర్థిక వ్యవహారాలతో గానీ, ఆయనపై వచ్చిన ఆరోపణలతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె అన్నారు. మరోవైపు నాసిక్ జిల్లా మిర్గావ్‌లో ఒక ఆలయ ట్రస్ట్‌కు అధిపతిగా, ప్రముఖ జ్యోతిష్కుడిగా పేరుగాంచిన అశోక్ ఖరత్ గత మూడేళ్లుగా తనపై అత్యాచారం చేసినట్లు ఒక మహిళ ఆరోపించింది. దర్యాప్తు చేసిన పోలీసులు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 58 మంది మహిళలతో లైంగిక చర్యల వీడియోలను ఒక పెన్ డ్రైవ్‌లో గుర్తించారు. దీంతో మర్చంట్ నేవీ మాజీ కెప్టెన్ కూడా అయిన అశోక్ ఖరత్‌ను మార్చి 18న పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై ఇప్పటి నమోదయ్యాయి.

# రాజకీయాల్లోకి ప్రముఖ దర్శకుడు సీ సుందర్.. మధురై సెంట్రల్ నుంచి బరిలోకి..



**తమిళనాడు:** తమిళనాడురాష్ట్రానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడుసీ సుందర్ తొలిసారి ప్రత్యక్ష రాజకీ యాల్లోకి వస్తున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఆయన మధురై సెంట్రల్ నియో జకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 23న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగ నుంది. ఈ ఎన్నికల్లో దర్శకుడు సుందర్ అన్నా డీఎంకే కూటమిలోని పుతియ నీతి కట్చి పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. విష యాన్ని పీఎన్‌కే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసీ షణ్ము గం ప్రకటించారు. సుందర్ అనా ్డీఎంకేకు పార్టీకి చెందిన రెండాకుల గుర్తుతో పోటీ చేస్తా రని ఆయన తెలిపారు. కాగా సుందర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపై ఆయన భార్య, బీజేపీ సీనియర్ నాయకురాలు కుష్బూ సుందర్ స్పందించారు. సుందర్ ప్రజల మనిషిగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నాడని కుష్బూ అన్నారు. మూడు దశాబ్దాలుగా తన సినిమాలను ఆదరించిన తమిళ ప్రజలకు సుందర్ సేవ చేయాలని భావిస్తున్నారని చెప్పారు. కాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ జరుగనుంది.

# సమ్మర్ లో ఈ ప్రాంతాలకు వెళ్తే రావాలనిపించదు.. తక్కువ బడ్జెట్ లో ఇలా చుట్టేయండి..



**హైదరాబాద్ :** సమ్మర్ వచ్చేసింది. ఏప్రిల్ నెలలో ఎండలు ఇంకా మండిపోనున్నాయి. మార్చి నెలలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా యి. ఇక ఏప్రిల్, మే లో ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవ కాశం ఉంది. మరో నాలుగు రోజుల్లో ఏప్రిల్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ లో ఎండల నుంచి దూరంగా ప్రకృతికి దగ్గరగా వెళ్లాలని ఉందా.. అలా హాయిగా చల్లని ప్రదేశాల్లో విహరించాలని ఉందా..? అయితే మీకోసం ఏప్రిల్ లో చూడాల్సిన అద్భుతమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నా యి. ఈ ప్రాంతాలను తక్కువ టైమ్ లోనే చుట్టి రావచ్చు. వేసవిలో బెస్ట్ టూరిస్ట్ ప్రాం తాలుగా ఇవి ప్రాముఖ్యత పొందాయి. అయితే ఎలోని ఆఇఅస్త్రశీ ట్రావెల్ స్టోరీస్ కథనం తెలిపిన ప్రకారం.. సమ్మర్ లో భారత్ లో సందర్శించడానికి అనువైన కొన్ని ప్రదేశాల గురించి తెలుసుకుందాం..ఇందులో కర్ణాట కలోని కూర్గ్ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందింది. వేసవిలో కూర్గ్ ను అనేకమంది పర్యటకులు సందర్శిస్తుంటారు. కూర్గ్ ప్రాంతంలోని సుగంధ ద్రవ్యాలు, కాఫీ, టీ తోటలను ఏప్రిల్ నెలలో మరింతగా ఆస్వాది ంచవచ్చు. కూర్గ్ కొండలపై నిరంతరం కమ్ముకుని ఉండే పొగమంచు ఓ మంచి విహార ప్రదేశంగా ఉంటుంది. కూర్గ్ అత్యుత్తమ ఆతిథ్యం, సంస్కృతికి కూడా ప్రసిద్ధి చెందింది. అలాగే కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం కూడా బెస్ట్ టూరిస్ట్ స్పాట్ గా గుర్తింపు పొందింది. పాలక్కాడ్ ప్రాంతాన్ని కేరళ ముఖద్వారం అని కూడా అనేకమంది పిలుస్తుంటారు. పశ్చిమ కను మల లో దిగువ భాగంలో ఉన్న కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం ఏప్రిల్ నెలలో భారత్ లో సందర్శించడానికి ఉత్తమమైన ప్రదేశాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడి దట్టమైన అడవులు, రమణీయమైన పచ్చని కొండ ప్రాంతాలు, హడావుడి నగర జీవితం నుంచి గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఇక కర్ణాటకలోని హంపి ప్రాంతం కొండల్లో దాగి ఉంటుంది. ఇక్కడ పురాతన విజయనగర సామ్రాజ్యానికి చెందిన ఆలయాలు, రాజ భవనాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అందువల్ల ప్రకారం వేసవిలో భారత్ లో సందర్శించడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాల్లో ఒకటిగా నిలుస్తోంది. అలాగే కేరళలోని వయనాడ్ ప్రాంతం పశ్చిమ కనుమల్లో నెలకొన్న ప్రకృతి సౌందరమైన ప్రాంతం. వయనాడ్ ప్రాంతం పూర్తిగా పచ్చదనంతో ఉంటుంది.

# ఉలిక్కిపడ్డ గార్డెన్ సిటీ..డెడ్ బాడీతో పోలీసులకు సరెండర్




**బెంగళూరు:** నమ్మిన బంధమే యమపాశమైంది. ఒకే ఇంట్లో ఉంటూ కళ్లు గప్పిన వావివరుసలు లేని వైనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. బెంగళూరులోని బన్నేరుగట్ట ప్రాంతంలో జరిగిన ఈ ఘోర హత్యోదంతం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్ గా మారింది. అసలేం జరిగిందిబెంగళూరుకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి భైరప్పనహళ్లిలో కుక్కల పెంపక కేంద్రం నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ తన బావమరిది రంజిత్ (24)తో ఎంతో సన్నిహితంగా ఉండేవాడు. రంజిత్ స్వయానా శ్రీనివాస్ భార్య తమ్ముడు. వీరిద్దరి మధ్య బంధుత్వమే కాదు, మంచి స్నేహం కూడా ఉండేది. అయితే, ఈ స్నేహం వెనుక ఒక నల్లని నీడ కమ్ముకుంటుందని శ్రీనివాస్ ఊహిం చలేదు. శ్రీనివాస్‌కు వివాహమైన ఒక చెల్లెలు ఉంది. దురదృష్టవశాత్తూ, రంజిత్ తన బావ చెల్లెలితోనే అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ షాక్‌కు గురయ్యాడు. "ఇది ధర్మం కాదు.. వావివరుసలు చూసుకో.. మన కుటుంబాల పరువు తీయకు" అంటూ రంజిత్‌ను పలుమార్లు హెచ్చరించాడు. పెద్ద మనుషులతో చెప్పించినా, నచ్చజెప్పే ప్రయత్నం చేసినా రంజిత్ తీరు మారలేదు. సరికదా, తన ప్రవర్తనతో శ్రీనివాస్‌ను మరింత రెచ్చగొట్టసాగాడు. రంజిత్ ప్రవ ర్తనతో విసిగిపోయిన శ్రీనివాస్, ఎలాగైనా దీనికి ముగింపు పలకాలని నిర్ణయిం చుకున్నాడు. రంజిత్‌ను చర్చల సాకుతో బన్నేరగట్ట సమీపంలోని బిల్వరదహళ్లి అనే నిర్మానుష్య ప్రాంతానికి పిలిచాడు. అక్కడ మళ్ళీ అదే విషయంపై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశం కట్టలు తెంచుకోవడంతో, శ్రీనివాస్ వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో రంజిత్ తలపై బలంగా బాదాడు. ఒక్క దెబ్బకే రంజిత్ రక్తపు మడుగులో కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. పోలీస్ స్టేషన్‌లో 'లైవ్' సరెండర్‌హత్య చేసిన తర్వాత శ్రీనివాస్ పారిపోలేదు. రంజిత్ మృతదేహాన్ని తన వాహనంలో వేసుకుని నేరుగా బన్నేర్‌గట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com